

# స్వయంకృతం

గ్లాసులు ఖాళీ అవుతున్నాయి. మళ్లీ నిండుతున్నాయి. మళ్లీ ఖాళీ అయిపోతున్నాయి. గ్లాసుల్ని ఖాళీ చేసేవారు ఇంకా తాగుతూనే ఉన్నారు. వాళ్ల మాటలు ముద్దగా వినిపిస్తున్నాయి ఆ మత్తులో, ఆ మైకంలో వాళ్లేం మాట్లాడుతున్నారో ఏమో? అటు మాట్లాడేవాళ్లకూ తెలియదు, ఇటు వాళ్ల మాటల్ని వింటూ కూర్చున్న వాళ్లకూ అర్థం కాదు. అదో వింత ప్రపంచం ఆ ప్రపంచంలో ప్రవేశించిన ప్రతి ఒక్కడూ ఒక మహారాజు పోతాడు చంద్రయ్య మాయకు ఒక పాత ఒడ్డు ఏ ద్రవ్యం పార్టు ఎప్పుడప్పుడు అటు గుమ్మంకేసి చూస్తూ, వస్తున్న కస్టమర్లను సాదరంగా ఆహ్వానిస్తూ డబ్బు లెక్కపెట్టుకుంటున్నాడు అలా ఓ పది నిమిషాలు గడిచాయి. డబ్బు లెక్కపెట్టడం పూర్తి చేసి రిస్టువాచి కేసి చూసి, డబ్బంతా సొరుగులో దాచి, తాళం వేసి, ఆ కుర్చీ లోంచి లేచాడు కస్టమర్లకు అతి మర్యాదగా అతిథి సేవలు చేస్తున్న గంగుల్ని కేకేసి, "ఒరేయ్, గంగులాయ్! జాగర్తగ చూస్తుండు. ఇప్పుడే వస్తా" అం చెప్పి పక్కనున్న పిళ్ళె టీస్టాలు దగ్గరికెళ్ళి, "ఓ సింగల్ టీ ఎక్స్ట్రా" అన్నాడు సర్వరును కేకేసి.

బల్లమీద అరవ పత్రిక చదువుతున్న పిళ్ళై తలెత్తి, "ఓహో, చంద్రయ్యా! ఊరంతటికీ నీ సరుకు కావల్సి వస్తే నీకు నా సరుకు కావల్సి వచ్చిందా?" అని గారపళ్లు కనబడేలా ఒక నవ్వు నవ్వాడు. చంద్రయ్య నవ్వుతూ, "అది సరేగాని ఇంకా డాను పాసింజరు రాలే దేంటి? పదిన్నర కావస్తుందిగా?" అన్నాడు.

పిళ్ళె అందుకు— "ఏం, ఆ పాసింజరు వస్తే కొంచెం సేపు రేవు మూస్తారు. ఆ కొంచెం సేపట్లో ఆగిన బళ్లనుండి ఎవరైనా కస్టమర్లు వస్తారనా? అబ్బ! ఏంది, చంద్రయ్యా! రోజురోజుకు ఆశ పోతువై పోతున్నావు?" అన్నాడు.

చంద్రయ్య టీ నీళ్ళు చప్పరించి, "ఏం చెయ్యమంటావు? ఎంత కష్టపడ్డా ఈ ఒక్క ఏడే గదా? ఆ తరవాత మా వాడికి ఆ డిగ్రీ ముక్క చేతి కంది వస్తే



- మేత

ఫొటో—ఎస్. ఆర్. వెంకటరమణన్ (మద్రాసు)

దానితోపాటే ఎక్కడో ఓ చిన్న ఉద్యోగం దొరక్కపోదు. అంతకన్నా నా క్కావలసిం దేముంది? వాడి నీడన ఈ బతుకు వెళ్లగక్కేస్తాను" అన్నాడు తన్మయంగా కళ్ళు మూసుకుని.

"చంద్రయ్యా! నిన్ను చూస్తుంటే నాకు చాలా అసూయ కలుగుతుంది. బంగారం లాంటి కొడుకును కన్నావు. తల్లీ, తండ్రీ నువ్వే అన్నట్టు పెంచావు. నువ్వు పడ్డ కష్టానికి నిన్ను మెచ్చుకో కుండా ఉండలేకపోతున్నాను—" ఇంతలో దూరంగా రైలు కూత వినిపించింది. "అదిగో, పాసింజరు వస్తూంది. వస్తా" అని బయటికి వచ్చి చంద్రయ్య తన సారాకొట్టు వైపు దారి తీశాడు.

అది ఒక మంచి రహదారి కూడలి కాని, అక్కడ ఇళ్ళేవేవీ లేవు. కేవలం ఒక రైలుగేటు మాత్రం ఉంది. గేటు వాచ్‌మన్ వీరయ్య, చంద్రయ్య స్నేహితులే. అందుచేత రైలు రావటానికి ఓ పావుగంట ముందే గేటు వేసి ఉంచుతాడు వీరయ్య. అది జాతీయ రహదారి కావడం చేత ఆ పావుగంట వ్యవధిలో గేటు కటూ ఇటూ కనీసం పాతిక లారీలు ఆగుతాయి. ఆ లారీల డ్రైవర్లు, క్లీనర్లు మొదలైన వాళ్లంతా వచ్చి చంద్రయ్య దుకాణాన్ని పావనం చేస్తారు. ఆ స్థలప్రాముఖ్యాన్ని గమనించి మెల్లగా పిల్లాడితో అక్కడ ఓ చిన్న టీకొట్టు తెరిచాడు. అయినాకూడా అమ్మకంలో చంద్రయ్యదే పై చేయి. ఆ విధంగా చంద్రయ్య అయిదేళ్ల నుండీ అక్కడే వ్యాపారం చేస్తున్నాడు.

ఇంకా ఆ రైలుబండి రాలేదు. గేటు కటూ ఇటూ ఆగిన చిన్న కార్లలోని మనుష్యులు విసుగెత్తిపోతున్నారు. ఆర్. టీ. సి. బస్సులు రాజకీయాలు చర్చిస్తున్నాయి. లారీలవాళ్ళు చంద్రయ్య దుకాణాన్ని పావనం చేస్తున్నారు. దుకాణం అంతా సందడిగా ఉంది. చంద్రయ్య చేతులు చకచకా పని చేస్తున్నాయి. ఇటు ఒక వైపు గ్లాసులందిస్తూ, మరో వైపు పైకం పుచ్చుకుంటూ క్రింద మీదవుతున్నాడు. టౌనుకెళ్లే వైపుగా ఓ అంబులెన్స్ వాన్ వచ్చి ఆగింది. వాన్‌లోని నర్సమ్మలు, డాక్టర్ల ముఖాల్లో ఏదో ఆత్రత తొంగి చూస్తూంది. రైలుగేటు మూసి ఉండటం చూసి, వాళ్ల ఆత్రత అంతా నీరుకారిపోయింది. ఏం పనిమీద బయలుదేరారో మరిచిపోయి కబుర్లలో పడిపోయారు వాళ్లంతా

డ్రైవరు సింగన్న మటుకు నేరుగా చంద్రయ్య దుకాణంలోకి దారి తీశాడు సింగన్నను చూస్తూనే చంద్రయ్య— "అరె, సింగన్న మామోయ్! చాలరోజులయిందే? రారా" అని సాదరంగా ఆహ్వానించాడు.

"బేగి పోవాల. రెండు గ్లాసులకంటే ఎక్కువొద్దు" అన్నాడు సింగన్న.

"ఏందయ్యోయ్, ఇట్లా మాట్లాడతావు? నిండు కుండను ఎత్తుకొని ఖాళీ చేసాని దింపని వాడిని" అని ఆగిపోయాడు చంద్రయ్య.

"అదికాదు. అర్జంటుగా పోవాల అక్కడ టౌనులో పైరింగు జరిగినాది. ఇద్దరి పరిస్థితి చాలా ప్రమాదంగా ఉందంట" అన్నాడు సింగన్న.

"పైరింగా? ఎందుకట?" అన్నాడు చంద్రయ్య మెడ ముందుకు సాగించి

"ఆ విషయాలన్నీ నాకు తెలియవు. టౌన్లో డాక్టర్లంతా సమ్మె చేస్తున్నారు. వాళ్ల సమ్మె నా చావుకొచ్చి పడింది. హాయిగా ఇంత తిని కంటినిండా నిద్ర పోవలసిన వాడిని ఇట్టా అడ్డదిడ్డంగా తిరగాల్సొస్తుంది" అన్నాడు విసుగ్గా గ్లాసుఅందుకుంటూ. ఇంతలో రైలుబండి రానే వచ్చింది. కాని, అది పాసెంజరు కాదు; గూడ్సుబండి. అది వెళ్లినాకూడా గేటు తీయలేదు వీరయ్య. అడిగిన వాళ్లకి —"ఇంకో రెండు నిమిషాల్లో పాసెంజరు వస్తాది. ఆ తరవాత తీస్తా" అని జవాబిచ్చుకుంటూ వచ్చి చంద్రయ్య కొట్లో కూర్చున్నాడు.

సింగన్న అమృతాన్ని తాగిన తరవాత, చంద్రయ్య కొంచెం వేయించిన శనగపప్పు అందిస్తూ, "ఏం? ఏమయినా అనిపిస్తూందా?" అన్నాడు హేళనగా.

సింగన్న రోషంతో, - "ఆఁ ఇప్పుడే మంత తాగి చచ్చాను కాబట్టి! డాక్టరు గారు కొంచెం ఈ మధ్య నే నంటే గుర్రుమంటున్నారు. లేకపోతే ఓ ముంత

మునీర్

తాగి కాని వెళ్లేవాణ్ణి కాదు" అంటూ కళ్ళు నలుముకున్నాడు గట్టిగా. అతని కళ్ళు ఎర్రబడి పోయాయి. సారామత్తు కళ్లలో ప్రతిఫలిస్తూంది.

"పర్లే, మాటలకేం గాని, పోయి నోరు శుభ్రంగా కడుక్కురా. లేకపోతే వాళ్ళు కనుక్కుంటారు" అన్నాడు చంద్రయ్య, సింగన్న ఇచ్చిన డబ్బు అందుకుంటూ,

ఇంకా పాసింజరు రాలేదు. గేటు కటూ ఇటూ ఆగి ఉన్న వాహనాల సంఖ్య పెరిగిపోతూంది. అటు వెళ్లే, ఇటు చంద్రయ్య హడావుడిగా ఉన్నారు. సింగన్న ముఖం కడుక్కుని వచ్చి ఇంకా పాసెంజరు రాకపోవటం చూసి ఇంకో గ్లాసును పావనం చేశాడు. ఇంతలో చంద్రయ్యకు విరుత్సాహాన్ని కలగజేస్తూ పాసెంజరు వచ్చేసింది. అది చూసి సింగన్న హడావిడిగా బయలుదేరబోయాడు.

చంద్రయ్య— "ఏదో కొంపలంటుకు పోతున్నట్టు పరుగెడతావేం? ఏం తొందర లేదులే. ఈ ఒక్క గ్లాసుకూడా వేసుకో, మళ్లీ ఎప్పుడొస్తావో ఏమో?" అన్నాడు ఆప్యాయత ఉట్టి పడుతున్న స్వరంతో.

"అబ్బే ఇప్పుడు కాదులే. అర్జంటుగా పోవాల ఉహూఁ" అన్నాడే కాని అక్కణ్ణుంచి బయలుదేరలేదు.

"పెద్ద కొంపలు మునిగినట్టు పరిగెడతావే. దేశంలో ఇటువంటివి చానా జరుగుతున్నాయిలే. అయినా, ఆ ఇద్దరూ సచ్చాలా? వక్కాలా? చస్తే పావమే, రోజుకు పగటున పది పెద్ద తలకాయలే

ఛస్తుంటే, ఎవళ్ళో ఇద్దరు అర్భకంగాళ్ళ కోసం నువ్వేం చేయగలవు? అయినా, వాళ్ల ఆయుస్సు గట్టిగా ఉండాలే కాని నువ్వుకాని, ఆ డాక్టర్లుగాని, మరింకెవ్వడు గాని ఏం చెయ్యగలరు? ఇలాగా రోజుకు ఎంతోమంది ఛస్తున్నారులే గాని, ఇట్టా వచ్చి ఈ గ్లాసుకూడా ఏసుకో'' అన్నాడు చంద్రయ్య.

ఆ మాట కోసమే ఎదురు చూస్తున్నట్టు, సింగన్న ఆ గ్లాసుఅందుకుని గటగటా తాగేశాడు. ఇక బయలుదేరతా నన్నట్టు చంద్రయ్య వైపు చూశాడు మూతి తుడుచుకుంటూ. చంద్రయ్య అయిదు పది నోట్లు తీసి సింగన్న కిస్తూ, ''చూడూ, నీ పని అయిం తరవాత ఈ ఏభై రూపాయలు మా వాడి కిచ్చేసిరా. పిచ్చి నాగన్న! ఎలా చదువుతున్నాడో ఏమో? ఈ ఒక్క ఏడు, అబ్బ! ఈ ఒక్క ఏడు గడిస్తే చాలు. నా కింకే దిగులుండదు. హాయిగా 'కృష్ణా, రామా' అనుకుంటూ వాడి పంచన హాయిగా గడిపేస్తాను'' అన్నాడు కళ్ళు మూసుకుని భగవధ్యానంలో మునిగిపోయిన తపస్విలా

సింగన్న కంగారుగా, ''మరి నా లాంటి వాళ్ల గతో?'' అన్నాడు.

చంద్రయ్య నవ్వి, ''నే ననుకున్నట్టు జరగాలేగాని, ఒరే,సింగన్నా, ఈ కొట్టంతా నీకే ఇచ్చి పోతానురా'' అన్నాడు సింగన్న భుజం తట్టుతూ.

వీరయ్య గేటు తీశాడు. వాహనాలు ఒక్కొక్కటే కదలసాగాయి. సింగన్న కోసం అంబులెన్స్ వాళ్ళు అదే పనిగా హారన్ మోగించసాగారు. సింగన్న కంగారుగా కొంచెం వేయించిన శనగపప్పు నోట్లో వేసుకొని, ''మరి వస్తాను, చంద్రయ్యా'' అంటూ బయలుదేర బోయాడు.


''ఆ ఆ మంచిది. మా వాణ్ణి కలుసుకుని, వా డేం చెపుతాడో కనుక్కుని రా. మరిచిపోవద్దు'' అని కేకేశాడు చంద్రయ్య.

''ఆ ఆ అలాగేలే'' అంటూ సారా తాగిన మత్తు శరీరంలో ప్రవేశించగా కన్ను తాను సంబాళించుకుంటూ, తన వాను చేరుకున్నాడు సింగన్న. కొద్ది క్షణాల తరవాత అంబులెన్స్ వాను టౌను వైపు దూసుకుంటూ వెళ్ళి పోయింది.

ప్రతి మనిషీ తన జీవితంలో కొన్ని కోరికలు కోరుకుంటాడు. వాటిని తీర్చు కునేందుకు సాయశక్తులా ప్రయత్ని స్తాడు. వాటిలో కొన్నింటిని సాధించినా తృప్తి పొందలేడు. చిత్రమేమిటంటే,

విడిగి విప్పారి

ఫొటో—టి. ఆర్. సుబ్రహ్మణ్యం (పట్నం)



కోరికలు తీరుతున్న కొద్దీ మనిషి కోరికల పిపాసి అయిపోతాడు. అదంతే.

* * *

ఆ రోజు చంద్రయ్య కొట్లో కూర్చున్నాడన్న మాటే గాని, మనసంతా గుబులుగా ఉంది. బయటి ప్రకృతికూడా అలాగే ఉంది. పైగా క్రితం రోజు వర్షం పడి ఉండటంతో, నేలంతా చిత్తడి చిత్తడిగా ఉండి ఒక విధమైన జుగుప్సను కలగ జేస్తున్నాయి పరిసరాలు. కస్టమర్సుకూడా అంతగా లేరు . . . చంద్రయ్య మనసంతా కొడుకు రామా రావు మీదనే ఉంది. ఏ పనీ సరిగా చేయలేకపోతున్నాడు. ఎవరు పలకరించ బోయినా విసుగ్గా జవాబు చెపుతున్నాడు.

'ఈ సింగన్నగా డెక్కడ చచ్చాడో, ఏమో? పోయి వారం అవుతున్నా అతీ గతీ లేదు. నా బాబు అక్కడేం తింటు న్నాడో, ఏం చేస్తున్నాడో? ఒక్కసారి వెళ్లొద్దామంటే ఈ దొంగముండా కొడుకు గంగులుగాణ్ణి నమ్మరాదాయె. ఏం చెయ్యాలో తెలిసి చావటం లేదు. ఛ ఛ! సింగన్నగా డెక్కడ చచ్చాడో ఏమో?'తనలో తనే గొణుక్కుంటున్నాడు. ఇంతలో తలకు కట్టుతో, మెడనుండి వేలాడదీసిన తాడుతోని కుడిచేతితో, విచారంగా కుంటుకుంటూ మెల్లిగా వచ్చాడు సింగన్న. చంద్రయ్య ముందు సింగన్నను అసలు గుర్తు పట్టలేక పోయాడు.

గుర్తు పట్టిన తరవాత— ''ఒరే, సింగన్నా'' అని కేక పెట్టినంత పని చేసి, కళ్లలో నీరు తిరుగుతుండగా, ''ఒరేయ్, ఇదేమిట్రా?'' అనడిగాడు.

''ఏ ముంది? ఏ ముంది? ఆ రోజు . . . ఆ రోజు టౌను కెళ్లాలని బయలు దేరాం, చూడు. ఇక్కడ, నీ కొట్లో తాగావా, బయలుదేరిన కొంచెం సేపు... అబ్బ! బయలుదేరిన కొంచెం సేపు బాగానే ఉన్నాను. కాని. . . కాని, కొంత దూరం పోయేసరికి. . . పోయేసరికి మైకం వచ్చేసి మలుపు తిరుగుతుండగా బ్రేకు వేయబోయి, ఏక్సిలేటరు తొక్కి శాను. అంతే. నేను చేసిన పాపిష్టిపని మూలంగా ఇద్దరు నర్సమ్మల నిండు ప్రాణాలు గాల్లో కలిశాయి. ఛీ, వెధవ జన్మ! నేను మటుకు—ఇదిగో ఇలా బయటపడ్డాను'' అని ముగించాడు సింగన్న, నిర్లిప్తతకూడుకున్న కంఠంతో.

''అయితే, మా వాణ్ణి కలుసు కున్నావా?'' ఆశ, ఆత్రత, ఆనందం ఒకదానితో ఒకటి పోటీ పడుతుండగా అర్ధమైన గొంతుతో అడిగాడు చంద్రయ్య.

చంద్రయ్య అడిగిన ప్రశ్నకు సింగన్న జవాబు చెప్పకుండా తల దించుకున్నాడు. చంద్రయ్య సింగన్న భుజాలు పట్టి కుదుపుతూ, ''ఏరా, మా వా డేమన్నాడు? ఎలా ఉన్నాడు? నీతో ఏం మాట్లాడాడు? మాట్లాడవేంరా? నా ప్రాణాలు తీయద్దురా? నా బా బేమన్నాడు? చెప్పి చావరా వెధవాయిగా'' అన్నాడు ఆత్రతగా.

సింగన్న మెల్లిగా తలఎత్తాడు. అతని కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి. అతని కళ్లలో చంద్రయ్య ప్రతిబింబం ప్రతి ఫలిస్తోంది. చంద్రయ్య అది చూసి, ''ఏంటిరా? ఏడుస్తున్నావు? వెధవా! 'నా కాళ్ళు, చేతులు విరిగి నేను చస్తుంటే నీ కొడుకును గురించి ఏమిటి నీ వెధవ గోల' అనేనా నీ ఏడుపు? నువ్వు చచ్చేదాకా నిన్ను పోషించే పని నాది— సరేనా? ఇప్పుడు చెప్పు, మా వా డేమన్నాడు? ఎలా ఉన్నాడు?'' అన్నాడు సింగన్న భుజాలు పట్టుకొని ఊపేస్తూ.

అప్పటికీ సింగన్న ఏం మాట్లాడ లేదు. జనం వాళ్లిద్దరి చుట్టూ మెల్లిగా పోగవసాగారు. చంద్రయ్య ఇక ఆత్రత పట్టలేక, ''ఒరేయ్, నువ్వేం చెప్పకపోతే నిన్ను. . . నిన్ను. . . నిన్ను చంపేస్తాను. చెప్పు. ఇప్పుడైనా చెపుతావా, లేదా? చెప్పు'' అని కఠినంగా అని మళ్లీ అంతలోనే, ''చెప్పు, సింగన్నా, నీకు దణ్ణం పెడతాను. చెప్పు. మా వా డేమన్నాడో చెప్పు'' అన్నాడు తనూ కళ్ళ నీళ్లతో.

సింగన్న నోరు పెగుల్చుకుని, ''ఏ ... ఏమి చెప్పమంటావు? ఆ రోజు... అదే ఆ వెధవ రోజు. . . టౌన్లో పైరింగు జరిగిందని. . . చెప్పాను . . . కదూ? ఇద్దరి పరిస్థితి . . . పరిస్థితి . . . ప్రమాదంగా ఉందన్నాను కదూ. . . వాళ్లలో, వాళ్లిద్దరిలో నీ కొడుకుకూడా . . .'' అంటూ ఇంక పూర్తిచేయలే పోయాడు. గొంతు పూడ్చుకుపోయింది సింగన్నకు.

''అంటే. . . అంటే?'' వెర్రిగా చూశాడు చంద్రయ్య.

''అంటే రామారావు. . . మన కిక . . . లేడు, లేడురా, చంద్రం!'' గొణిగాడు సింగన్న.

''ఆ ఇది నిజమా? నా రామారావు . . . నా బుజ్జి. . . ఇక నాకు లేడా? ఉహూ. ఒరేయ్! మీ రంతా దొంగ నాయాళ్ళా. నా రామారావును నా నుంచి ఎవడూ దూరం చేయలేడు. హ్హహ్హహ్హ. . .'' అని విగ్గరగా నవ్వాడు చంద్రయ్య.

''ఒరేయ్, చంద్రం! నీకు పిచ్చె క్కిందా?'' కేకేశాడు గేట్‌మన్ వీరయ్య.

''అవ్వునా, అవ్వునా, నాకు పిచ్చె క్కింది. నాకు పిచ్చెక్కింది. మేము పిచ్చి వాణ్ణి. నేను పిచ్చివాణ్ణి. హ్హహ్హహ్హ. . . నేను పిచ్చివాణ్ణిరా. నన్ను వదలండి. నన్ను వదలండి. అడుగో, నా రామారావు నన్ను పిలుస్తున్నాడు. నన్ను వదలండి'' అంటూ పొలాల్లో అడ్డ దిడ్డంగా పడి పరుగెత్తుకుంటూ పోతున్న చంద్రయ్యకేసి జాలిగా చూస్తూండి పోయింది ప్రకృతిమాత. ★